# ★ ఆకలిబలి

రచన రాజశ్రీ

★

అది మండు వేసంగి, వేడిగాడ్పులు తీవ్ర రూపం దాల్చేయి సూర్యుడు నెత్తిమీద నిప్పులు చెరుగుతున్నాడు, దాహం అపరిమితం. చెమట అపరిమితం, మధ్యాహ్నం 12 గంటలయింది వీధిలో

"అమ్మా! బుక్కెడు గంజిపోయమ్మా. నీకు పుణ్యం ఉంటాదమ్మా నీపిల్లాపాపలకు పుణ్యమమ్మా"

ఒక ఆవిడ గుమ్మంలో నిలుచుని వింటూ "పోరా! వెధవ, పెద్ద పోతులాగున్నావు కూలి చేసుకోరాదురా పోపో" అనే సరకల్లా సోమన్న మనసు మనసు కాదు నిలవబడలేక పోయాడు. ఒక వేడినిట్టూర్పు అతని కపోలం మీదుగా అప్రయత్నంగా జారుచున్నది. అలా వెర్రివాని లాగ కొంతదూరం నడచి రాయిమీద చతికిలబడి "అమ్మయ్య" అన్నాడు మానవుడు మానవుని ఆదరింపక పోయినా చెట్టు సోమన్నని ఆదరించి కాస్త విశ్రాంతిని చ్చింది

సోమన్న, "ఏమిలోకం ఏమి జగతి. ఎటు జూచినలోభమే మానతవ్వం నశించిందా. దయ యీలోకంలో యీ కటిక మానవులలో ఉండడానికి యిష్టపడక పారిపోయినట్టుంది ఇంతసేపు తిరిగి ఒక పట్టెడుకూడు నాచిన్నిపాపకు గడించలేకపోతినే! చీవాట్లు చెప్పుదెబ్బలా నేను గడించిన దవ్యధనం తమ సోదరుడు భారతీయుడు ఆంధ్రుడు తిండిలేక మలమలమాడి కాలిపోతుంటే మనకు కాదా కష్టము, అని ఆలోచించరే తమరు. మీ గౌరవములు మీ ఉన్నతస్థానాలు, మీ విద్యయెదుకు, దారిద్ర్యాని పెంచుటకా! దయనుచంపుటకా న్యాయానికి తావులేదు యీమాయ జగతి."

అంటూ వుండగానే అశ్రుబిందువులు అతని బుగ్గలపై కాల్వలై ప్రవహించేయి. మెల్లగా యింటికి మరలుతున్నాడు అది వన మధ్యము. కొమ్మలతోను ఆకులతోను మూసిన చిన్న కుటీరము ఏకాంతము నలుదెసల భీకరము చినిగిన గుడ్డలతో, లోతుకు బోయిన కడుపుతో పచ్చని 8 ఏండ్ల పిల్ల చెట్టునకు జారబడి చిన్న నిద్రకు లోనైంది ఆకుల మర్మర ధ్వనులు ఆమెను మేలుకొలిపేయి తండ్రి రాకనుగమనించి దూరాన వస్తున్న తండ్రివైపు చూస్తుంటే తడిసినబట్ట. జడలు కట్టిన శిరోజములు, నిస్పృహతో కూడిన మోము కొంచెమస్పష్టముగా కానుపించెను.

"నాన్నా! ఆకలి వేస్తుంది నాయనా, నాకు ఏదైన తెస్తానన్నావు ఏమిటి తెచ్చావునాన్నా" అని ఆహ్వానంగా తండ్రి ప్రక్కకు చేరింది పార్వతి.

సోమన్న (తనలో) "దేవికైనాగాని తల్లిలేని చంటిపాపను పోషించుట దుష్కరము కష్టము నేనెల్లు నా పార్వతి నోదార్చగలను కన్నపాపను పోషించలేని యీ పాడుజన్మను యెందుకాదేవుడు సృష్టించాడో, 'సకల జీవరక్షకుడు దీనరక్ష

కుడు. ఆశ్రిత ప్రియుడు' అనునవి దేవున కన్వర్థ నామధేయములేనా! దైవమా! తండ్రివైన నీవే నన్ను దయజూడనియెడల అధికార గర్వాంధులు నా అన్నదమ్ములు (యీపాడుమానవులా) నన్ను ఆదరింతురా." పార్వతి తండ్రిగూటాడక పోవుటజూచి నిజాన్ని గ్రహించి తండ్రితోపాటు శయ్యపై వ్రాలింది, శయ్యనగా దూదిపాన్పులతో కూడినదికాదు కఠిన పాషాణముతో నిండిన కటికనేల

రాత్రి 12 గంటలు. వెన్నెల మన్ను మిన్నుల నాక్రమించి పిండిఆరవేసిన చందంబున భూమిపై విరబూచింది. హఠాత్తుగా సోమన్నకి మెల్కువ వచ్చింది, "ఆకలి బాధచే నిద్రాదేవికి వశమై నిశ్చలంగా పరుండిన యీపాపను చూస్తుంటే నా గుండె తరుక్కుపోతుంది తప్పదు యీవేళ ఎలాగయిన ధనమార్జింపక తప్పదు" అని లేచి ఎటకో జోరుగా నడవసాగాడు

ఆమర్నాటి ఉదయం, అడనాల్గురోడ్లు కలియు జంక్షను అచ్చట జనము గుంపులుగా కూడేరు పోలీసులు ప్రజల ఒత్తిడిని విరోధిస్తూ తగ్గిస్తున్నారు, వాకబు చేయగా ఒక పోలీసు యిలా అన్నాడు "ఈ మేడ ధనగుప్తుడనే షాహుకారుదండీ. నిన్నరాత్రి వీధుల్లోతిరిగే సోమన్న వీళ్ళింటికి దొంగతనానికి వచ్చాడట బంట్రోతులు సోమన్నను మేడమీదనుండి త్రోసివేశారు" ఇంకేముంది సోమన్న శవము మ్యునిసిపాలిటీ బండిలో కెక్కింది. అక్కడ పార్వతి గతి యేమయిందో. మూడు రోజులనుండి అన్నంలేని పార్వతి ఆకలికి బలిగా పెద్దనిద్రతీసింది.

———★———


# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు 1

★

(ప్రచురణ ప్రతి ఆదివారం)

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు